గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ | ఆగష్టు ౧౩ వ తేది ౧౯౩౬ గురువారము | అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ | తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. | సంచిక [illegible]

హి. శ. ౧౩౫౫ — శ్రీ ధాత సం॥ శ్రావణ బ॥ ౧౧ గురువారము. — ౭ మెహరు ౧౩౪౫ ఫ.

జాగీరు ప్రజల అపరిమిత కష్టములు

జాగీరుల పునర్నిర్మాణావసరములు

మన నిజాము రాష్ట్రములోని భూభాగము [illegible] (౧) ఖాల్సా (౨) సర్ఫేఖాసు (౩) జాగీర్లు అని మూడు విభాగములు కలదైయున్నది. వీనిలో మొదటిదగు ఖాల్సా మహోన్నతులైన నిజాము ప్రభువుగారి క్రిందనుండినను, దీని పరిపాలన ప్రభుత్వసభ (బాబెహుకూమతు) ద్వారా జరుపబడుచున్నది. రెండవదగు సర్ఫేఖాసు మహోన్నతవహించిన ప్రభువుగారి ప్రత్యక్ష (Direct) పరిపాలనమున నున్నది. దీని [illegible] ప్రభుత్వసభ (బాబెహుకూమతు)తో సంబంధములేదు; దీని ఆదాయవ్యయములు [illegible] ప్రభువుగారితో సంబంధించియున్నవి. దీని పాలనము ప్రభువుగారి ఆలోచన చెప్పు [illegible] కమిటీ కలదు. దీనికి "సర్ఫేఖాసు కమిటీ" యని పేరు. ఇక మూడవవిభాగము "జాగీ[illegible]"

ఈ జాగీర్లు అనువానిలో, పాయగాలు, సంస్థానములు, ఎస్టేట్లు అనునవి అన్నియు చేరియున్నవి. ఈ జాగీరుదార్ల మొత్తము సంఖ్య [illegible] "ఖాల్సా" కాక మిగిలిన రాష్ట్రభూ[illegible] మొత్తము మన రాజ్యములో [illegible] అగుచున్నది.

ఆదాయమును బట్టి జాగీరు ఇట్లు క్రింద చూపబడినవి:-

ఆదాయము			సంఖ్య
రూ. ౧౦ నుండి	౫౦౦ వరకు		౧౪౨
" ౫౦౦	" ౧౦౦౦	"	౧౫౧
" ౧౦౦౦	" ౩౦౦౦	"	౮౦౨
" ౩౦౦౦	" ౫౦౦౦	"	౧౬౮
" ౫౦౦౦	" ౬౦౦౦	"	౪౪
" ౬౦౦౦	" ౧౦౦౦౦	"	౧౦౧
" ౧౦౦౦౦	" ౧౨౦౦౦	"	౩౪
" ౧౨౦౦౦	" ౧౫౦౦౦	"	౨౫
" ౧౫౦౦౦	" ౫౦౦౦౦	"	౪౮
" ౫౦౦౦౦	" లక్షవరకు	"	౧౫
" లక్షకు మించినవి.			౧౯

మొత్తము ౧౧౬౭

[illegible] అంతయు [illegible] తగ్గులేకుండ [illegible] కాపాడపగూడదు. ఇది ఇంచుమించు [illegible] జాగీర్దారుల [illegible] అంతేకాక [illegible] శేషమందునను [illegible] ఉదాహరణములు పనికివచ్చును [illegible] "[illegible]"

[illegible]

(౧౩౩౭)

(౧౩౪౩)

[illegible]

వేక్ఫీల్డుగారు [Mr Wakefield] సదరుల్ మహాము [illegible] జాగీరుగానున్న కాలమున వారు సిద్ధపరచిన యొక నివేదిక ప్రకారము అప్పుడు రాజ్యములో మొత్తము గ్రామముల సంఖ్య ౧౯౩౩౫. వానిలో జాగీరు గ్రామములు ౩౦౧౦ ఉన్నట్లు వ్రాయబడియున్నది. ఇప్పుడు జాగీరు గ్రామముల మొత్తము సంఖ్య తెలిసికొనుటకు తగిన ఆధారములు లేవు. కనుక పైసంఖ్యనే మనము దృష్టియందుంచుకొనవచ్చును. ఈసంఖ్య ఎంతయొకనేమి? ఒకసంగతిమాత్రము స్పష్టము. ఏజాగీరుకు సంబంధించిన గ్రామములైనను అన్నిగ్రామములు ఒకజిల్లాలోనే యున్నవని చెప్ప వీలులేదు.

జాగీర్ల విధములు

జాగీర్ల పంచవిధములు: [౧] పాయగాలు [౨] అల్తమ్‌గా జాగీర్లు [౩] మాతుజాగీర్లు [౪] తనఖాజాగీరు [౫] మరమ్మతుకొరకు ఈయబడినవి [౬] ధర్మార్థమిచ్చినవి [మదదెమాష].

వీనిలో పాయగాలు, ప్రభుత్వము వారికి సైన్యము సిద్ధముచేసియుంచుటకై ఇయ్యబడినవి. ఇవి ప్రభువుగారి రాజబంధువుల కియ్యబడి వంశపారంపర్యముగా వారికే చెందుచున్నవి. అల్తమ్‌గా అనునవి శాశ్వతమైనవియు, వివాదములేనివియు నయియున్నవి. జాగీరులలో వీనికి ప్రత్యేక గౌరవముకలదు. మాతుజాగీరు లనునవి వ్యక్తుల కుటుంబపోషణకై అనుగ్రహింపబడినవి. ఫలాని పని చేసితీరవలయునని లేదు. పూర్వము ఇవి వ్యక్తుల జీవితకాలమువరకే ఇవ్వబడియుండెను. అయినను ఇటీవల ఇవి శాశ్వతముగా చేయబడినవి. మరమ్మతుకొరకు ఈయబడిన జాగీరులనగా, మతసంబంధమైనట్టిగాని, ఇతరసంబంధమైనట్టిగాని సేవచేయవలయునను షరతుపైన యియ్యబడినట్టి జాగీరులు, అట్టిసేవ ఎంతకాలమువరకు జరుగుచుండునో అంతకాలమువరకే ఇవి భుక్తములో నుండును. ధర్మార్థము జాగీర్లనగా కేవలము పోషణకొరకు ఇయ్యబడినవి.

మేము పైనచెప్పినప్రకారము కొన్ని విడివిడి జాగీరు గ్రామములు ఒకే జిల్లాలోనుండిన నుండవచ్చునుగాని సాధారణముగ చిన్నపెద్దవి అగు ఎస్టేటుల గ్రామములు ఎన్నియో జిల్లాలలో చెదజల్లబడినట్లు చెల్లాచెదరుగా నున్నవి ఉదాహరణార్థము,—

కిష్నయ్యప్రసాదుజాగీర్దారుకు మహబూబు నగరం, పర్భణి జిల్లాలలో ౨ గ్రామములు ౯ వేల ఆదాయము జమాలలీఖాన్ జాగీర్దారు మెదకు, నిజామాబాదు జిల్లాలలో ౩ గ్రామములు ౯ వేల ఆదాయము. [illegible] జాగీర్దారు ఔరంగాబాదు, మెదకు, నల్గొండ జిల్లాలలో ౬ గ్రామాలు ౨ వేల ఆదాయము. రాజా [illegible] జాగీర్దారు మహబూబునగరము, నల్గొండ, నిజామాబాదు, నాందేడు జిల్లాలలో ౯ గ్రామములు, ౩౨ వేల ఆదాయము. మోహనలాలు జాగీర్దారు నాందేడు, ఆత్రాఫుబల్దా, మహబూబునగరము, మెదకు, బీదరు జిల్లాలలో ౧౩ గ్రామాలు ౩౨ వేల ఆదాయము.

(ఈసంగతులు కొన్ని జాగీర్దారుల గురించిన వి పెద్దసంస్థానములసంగతికూడ గమనింపదగి యున్నది)

రాజా రాయరాయాన్ ఔరంగాబాదు, బీదరు, పర్భణి, మెదకు నల్గొండ, మహబూబు నగరము: బీడు, గుల్బర్గా, ఆదిలాబాదు జిల్లాలలో ౧౨౦ గ్రామాలు. [illegible] లక్షల ఆదాయము.

ఖానాఖానా ఎస్టేటు మెదకు, వరంగలు, కరీంనగరము, బీదరు, నల్గొండ, మహబూబునగరము జిల్లాలలో ౯౨ గ్రామాలు. ౩ లక్షల ఆదాయము.

ఇట్లే ౭ లక్షల ఆదాయముగల శివరాజబహాదరు ధర్మవంతుగారి ఎస్టేటు ౨౨౨ గ్రామములు ఔరంగాబాదు, పర్భణి, నాందేడు, గుల్బర్గా, ఉస్మానాబాదు, బీదరు, ఆదిలాబాదు, కరీంనగరము, మెదకు, మహబూబునగరము, నిజామాబాదు, నల్గొండ జిల్లాలలో నున్నవి. ఇదేవిధముగ దాదాపు నాల్గువందల గ్రామములను, ౧౩ లక్షల ఆదాయమును ఒకొక్కదానిలో కలిగియున్న మూడు పాయగా ఎస్టేట్లు-ఆస్మాంజాహి, ఖుర్షీదుజాహి, వికారుల్ ఉమ్రా పాయగాలు-బీదరు, గుల్బర్గా, మహబూబునగరము ఔరంగాబాదు, ఆత్రాఫుబల్దా, నిజామాబాదు, మెదకు, ఆదిలాబాదు అను ౧౦ జిల్లాలలో దాదాపు నిజామురాష్ట్రములోని సగము జిల్లాలలో వ్యాపించియున్నవి

ఇట్టిస్థితిలో జాగీరుగ్రామముల పరిపాలన, కట్టుదిట్టములు సక్రమముగా చేయబడుట ఎట్లు సాధ్యమగును? ఈపరిస్థితులలో కష్టముల పాలగుచున్నవారు జాగీరుదారులుమాత్రమే కాదు, వారిప్రజల కష్టములుకూడ మితిమీరియున్నవి, ఇది విచారకరము!

ఉదాహరణమొకటి చూడుడు. ఖానాఖానా (నవాబ్ కమాల్ యార్జంగు బహాదరు) సంస్థానములో పరిటేలఅను గ్రామము కృష్ణాజిల్లా, నందిగామతాలూకా సరిహద్దులో కలదు. ఖమ్మంతాలూకా హద్దులను బట్టిచూచినచో వరంగలుజిల్లాలోని మధిరతాలూకాలో నిది గ్రామము. ఇకపరిటేలలోగల తగాదాలు కచ్చేరిపైన గాని, ఆదాలతు మున్సిఫీపైన గాని అపీలు చేసికొనదలచినవారు, వారిజిల్లాయగు వారసింగికి రావలసియుండును. అనగా, ఖమ్మంతాలూకాయగు మధిరను దాటి, జిల్లాయగు వరంగల్లును దాటి, రాజధానినగరమగు హైదరాబాదును దాటి గోదావరివ్యాలీ రైల్వేపైన ఒయలుదేరి, సుమారు ౫౦ మైళ్లదూరమునయున్న మిర్జాపల్లిలో దిగి అపీలు చేసికొనవలయును. ఇదియెంత వ్యయప్రయాససాధ్యమో ఆలోచించదగినది. ఇట్టిస్థితిలో ఎందరు న్యాయము పొందుట కితరదూరము నకు రానివారు రాజాలనివారు అన్యాయముపాలు కావలసినదే కదా!

కనుకనే జాగీరులయందలి ప్రజలు ఖాల్సా ప్రజలకంటె ఎన్నియోదురవస్థ లనుభవించుచున్నారు. వానిలో కొన్ని గ్రామములు దగ్గరదగ్గరగా నుండకపోవుటవలన కలుగుచున్నవి.

ఈకారణములవలన నిజామురాష్ట్రములో వ్యవసాయికుల స్థితిగతులను బాగుచేయుట-నిర్మింపబడు ఏకార్యక్రమ ప్రణాళికయైనను సరే జాగీర్లు, పాయగాలు, సంస్థానములు మొదలగు ఎస్టేటు పునర్నిర్మాణము (Reconstruction) పొందనిది ఆమలులోనికి వచ్చుట దుస్సాధ్యము. ఈ అభిప్రాయము సమర్థము అని మనము ప్రభుత్వమునకు చెప్పుచున్నాము.

ప్రభుత్వము [illegible]

[illegible]

గోలకొండ కవులసంచిక

చందాదారులకు	వెల ౧-౦-౦
ఇతరులకు	రు. ౨-౦-౦

[illegible]లు ౧౦ అణాలు

౨

శివగంగ స్వాములవారు

స్వాములవారు భోంగిరికి వేంచేసినపు డయితులు రాజగోపాలంగారి యింటివద్ద పుత్రేపు రాజరావుగారి అపాంక్తేయత విషయమై జరిగిన సంఘటన సందర్భములో యిదివరలో ప్రకటింపబడినవార్తలు గోలకొండపత్రికా పంపాదకులకు విదితము. శ్రీస్వాములవారు రాజారావుగారిని వెలకజరిగిన శవవహనవిషయమయి ప్రశ్నించినప్పుడు రాజారావుగారు ధర్మశాస్త్రములలో చెప్పబడియున్న విధముగా ప్రాయశ్చిత్త మొనర్చి నియోగులకుని సప్రమాణముగా మనవిచేసిరి. అందుకు స్వామివారు లిఖితసాక్ష్యము (రికార్డుయెవిడెన్సు) కావలెనని కోరిరి. చిత్రమేమనగా రాజారావుగారు ప్రమాణపూర్వకముగా చెప్పిన మాటలయందు నమ్మకములేదుకాని గ్రామ పౌరోహిత్యము చేయు బ్రాహ్మణ నామమాత్రధారులు మాత్రము స్వామివారికి విశ్వాసపాత్రులైరి. అయితే స్వామివారు ఈవిధముగా విచారించుచుపోయినచో గ్రామగ్రామ పౌరోహితులలోను ఇట్టి బ్రాహ్మణగురువులు విశేషముగ కనుపించగలరు. అప్పుడు ఆస్వామివారు అపాంక్తేయతను పాటించుచు పోయినచో యెక్కడను వీరికి భిక్షయేదొరకక ఉపవాసములు చేయవలసివచ్చును. శివుడెంటనుండు ఆశ్రితులకు గ్రాసము పనులేలేకపోవును. ప్రస్తుతము హిందూసంఘము యెదుర్కొనుచున్న విషమసమస్యలను పరిష్కరించుట యిటువంటి స్వాములకు శక్యమా? హైదరాబాదులో వీరికివచ్చిన ప్రశ్నసముదాయములలో యొక్కదానికిని వీరు సరియైన ప్రత్యుత్తరము నీయజాలరైరి. పైగా మాతాతలు నీతాతలు అన్నట్లు ఒకవిచిత్రమైనసమాధానము మాత్రమిచ్చి తమకుతాము సంతోషించిరి. యిది యిట్లుండగా వైశ్యసంఘమును వీరో లేక వీరిపూర్వులో యేమో అన్నారని వైశ్యులోకమంతయు వీరిని తీవ్రముగా నిరసించుచున్నారు. యివియన్నియు వీరిఅశక్తతను తెలియపరచుచున్నవి. ఆదిమాంధ్రుల ప్రశ్నకు వీరు సమాధానమెందుకీయగూడదు? దాని వీరికివచ్చిన ప్రమాదమేమి? యెవరొప్పుకొన్నను యెవరొప్పుకొనకున్నను తమకు తెలిసినంతవరకు శాస్త్రసిద్ధమైన సమాధానము వీరెందుకీయగూడదు? శ్రీ స్వాములవారు ధైర్యమువహించి వారి ఆక్షేపముహారము వచ్చినప్రశ్నలనన్నిటిని పరిష్కరింపబూనుకొనుట విహితము. ఇదియే వారి సంచారములో గల ఫలితమును సూచించగలదు. చేసినను చేయకున్నను శాస్త్రము లెట్లున్నవో, విన్నను వినకున్నను తమయొక్క నిష్పక్షపాతమైన అభిప్రాయమును చెప్పుట సమంజసముగాని మూకీభావము వహించుట ఒద్దనుచున్నవారట్లు చెప్పిన దట్లంగీకరించుట తగనిపని.

ఉద్యోగప్రయత్నములు

ప్రభుత్వమువారి లోకసూచన

ఒక విద్యార్థి ఆటవీశాఖలో ఉద్యోగమునకై ప్రయత్నించి, దానిసంపాదనకై పడిన కష్టములను చెప్పుచు మొదట మల్కీదాఖలు నామ తెచ్చుకొనుట ఒకకష్టమనియు, తర్వాత ఆరోగ్యమునుగూర్చిన సర్టిఫికేటుసంపాదన కష్టమనియు, తర్వాత విద్యావిషయమై సర్టిఫికెట్లు—ఇవన్నియు సంపాదించినతర్వాత శాఖాధికారివద్దకు పోవలసియుండుననియు, అక్కడకొందరు సెలెక్షనుకమిటీకూడ అభ్యర్థులను ముఖాముఖిగా ప్రశ్నించి గ్రహించుటో గ్రహించకుండుటో తేలురవియు, ఈవిధముగ చేయుటకంటె మొదటనే ఈమ ఖామునిగ్రహించుటజరిగి, తర్వాత తక్కిన సర్టిఫికెట్లు సంపాదించుపద్ధతి ఏర్పాటుచేయుట శ్రేష్ఠమనియు, చెప్పుచున్నాడు. ఏలననగా అప్పుడు పొందటపడవలసిన కష్టములను, దండుగలును అన్నియు తొలగునని చున్నారు. ఈసర్టిఫికెట్లలో కొన్ని ఇతరములైన ఏ ఉద్యోగములకుగాని ప్రయత్నించుటకు పనికిరావందువలనకూడ ఇప్పటిపద్ధతివలన కొంత చిక్కు కలుగుచున్నదని సూచించుచున్నారు.

ఆంధ్రమహాసభా స్థాయిసంఘము

ఆంధ్రనిధివసూళ్లు

సిరిసిల్లమహాసభా సందర్భమున నిధికొరకు వాగ్దానము చేసిన మహాశయులలోనుండి ఇంతవరకనుగ్రహించుచు వచ్చినప్రముఖుల నామములు పత్రికలో ఎప్పటికప్పుడే ప్రకటించితిమి. గిదా! నల్లగొండ జిల్లాసంఘ కార్యదర్శులగు సుప్రసిద్ధ వకీళ్లును, శ్రీయుత బోయినపల్లి వేంకట రామనరసింహారావుగారు తమ వాగ్దత్తమును ౧౦ రూపాయలు నొసంగియున్నారు. స్థాయిసంఘముపక్షమున వారికికృతజ్ఞత నివేదించుకొనుచున్నాము.

సిరిసిల్లమహాసభలో వాగ్దానము చేసిన పైకము ఇంకా వసూలు కావలసి యున్నది. ప్రముఖుల నప్పుడప్పుడు ప్రార్థించితినిగదా! అయిదవ మహాసభకూడ సమీపించెను. కాన వాగ్దానము చేసిన మహాశయులందరు తమతమనిరాశి ముల ప్రసాదించి, కృతజ్ఞతా పాత్రులు కాగలరని సవినయముగా మనవిచేయుచున్నాము.

ఇట్లు
కార్యదర్శులు { సు. ప్రతాపరెడ్డి, మ. రామచంద్రరావు



గ్రామ సమాచారములు

ఆలేరులో గ్రంథాలయ ప్రయత్నములు

ఆలేరులో గ్రంథాలయము నొకదానిని స్థాపించుటకై శ్రీయుత కొడిత్యాల నారాయణ గుప్తగారు ప్రయత్నించుచున్నట్లును, అక్కడివైశ్యులకు ద్రవ్యమును ధర్మకార్యములకు వ్యయము చేయుటకు కోరికయున్నను, సరియైన మార్గములు తెలియక వృథావ్యయము చేసే స్థితిలో నుండుటచే అదిసహించజాలక వారలను గ్రంథాలయములకు సహాయభూతులుగా చేసికొనుటకు యత్నించుచున్నట్లును, ఆలేరు పాండురంగ భజనసమాజము పేరుతో ముగ్గురు సంతకములతో మాకుచేరిన ఒక లేఖనుండి తెలియుచున్నది.

పర్గిలోనే తాలుకాస్థానము స్థిరమగుట

వికారాబాదు నగరము జిల్లాలో చేరిన పర్గియ గ్రామమునుండి తాలూకా ప్రధానస్థానము ను తీసివేయుటకు వ్యవహారము భూమ్యార్థాయ (మాల్గుజారి) శాఖలో జరుగుచుండినది గదా ఇప్పుడు పెండకు నాశేదాపు గారి యిష్టానుసారము తాలూకాస్థానము పర్గిలోనే ఉండుటకు తీర్మానింపబడినది.

కొలిపాకవాగు మరమ్మతులు

[స్వకీయ విలేఖరి]

కొలిపాక ౨౦-౧౦-౪౫
కాల్వపని

మూడు నాలుగు సంవత్సరములనుండి కొలిపాక వాగుపై నిర్మింపబడిన ఆనకట్ట తెగిపోయినందున చెరువులకు కుంటలకు నీరు రాలేదు. కాని ప్రవాహవేళకు అనుకూలముగ నున్నది ఆముద ఈ పొలములకు నీరైనది ఈసంవత్సరము పేలకుప్ప పుట్టలేదు గ్రామములో యింక నీటియిబ్బంది తొలగలేదు.

మరమ్మతులు

మా తాలుక్దారుగారును మరమ్మతులపై చాల ఎక్కువ. కొన్ని వేలు వెచ్చించి వాగుకు అడ్డముగ కట్టవేయించి కాలువతీయించుచున్నారు దీనివలన మూడునాలుగు చెరువులకు నీరురాగల ఆదాయము హెచ్చగలదు. పని రెండు నెలలనుండి జరుగుచున్నది. నిత్యము ఒకవంద నుండి పనిచేయుచున్నారు.

భాషానిలయము

భాషానిలయము నిద్రావస్థతో లగనేడు. విద్యావంతులందరు హైదరాబాదు నగరమునందును, ఇతర గ్రామములలోను, ఉన్నారు అందువలన శ్రద్ధవహించువారు లేదు ఈ దీనావస్థ యెన్నడుతొలగునో!

బాలికయందు పురుష చిహ్నములు అకస్మాత్తుగ కనబడుట

తేది ౯ ఆగస్టు ౧౯౩౬.

సుకీ తాలూకాలోని ౩౪ మైళ్ల దూరమందున్న ఝరోగ్రామమున మూడు సంవత్సరముల బాలికయందు అకస్మాత్తుగా పురుష చిహ్నములు అగుపడెను. యోనిన విదర్భవాగ్రహ ఆవసరమగు ప్రాకృతికమార్పులుగూడ ఆ బిడ్డయందు గోచరమైనవి.

సింహాపురి పీఠాధిపతులు

ఆల్లగడ్డ: ౪-౯-౧౯౩౬.——

సింహాపురి పీఠాధిపతులును, వైశ్య కులగురువులును శ్రీ శ్రీ శ్రీ గురునారాయణ ఏకాంగిస్వాములవారు కొన్నిమాసములనుండి మెదకుజిల్లాలో సంచారము చేయుచుండుట గోలకొండ పత్రికా పాఠకులకు విదితమే. జులై ౩౧ తేదిన మసలాపురం గ్రామంలో ఆర్యవైశ్యసంఘము వారును, ఆగస్టు ౨ తేదిన అల్లాదుర్గమునందు తత్పుర వైశ్యప్రముఖులును (శ్రీవారిని మంగళవాద్యములతో యెదుర్కొని పాలకీయుత్సవమొనర్చి, శ్రీపాదపూజలనొనర్చి తమ భక్తిని వెల్లడించిరి. శ్రీవారున్నూ, ఆస్థానపండితులున్నూ ప్రతిదినము వైశ్యధర్మములగురించి ఉపన్యసించుచున్నారు. శ్రీవారు యిచటినుండి శంకరంపేట విజయము చేయుచున్నారు.

జె. సుబ్బారావుగుప్త విద్యాంధి
సర్వాధికారి
మకాం-అల్లాదుర్గం

భూకంపపు విచారణ

సీలాము ౨౦౬

గతసంవత్సరము ఇదినెలలో హాలియా గ్రామమున నాగులకొండ అనువీధిలో భూమి పేలిపోయి బయలుదేరియుండినసంగతి. కౌపాకులవిషయమై పునర్విచారించుటకై నవాబు ... తేదిన ... హుమాయూన్ షాహు తహశీల్దారుగారితోసహా నాకప్రభుత్వోద్యోగి ఈగ్రామమునకువచ్చి పరీక్షించి స్థలముఫోటో తీసికొని, పేలిపోయి వెలివచ్చియుండు ఒక్క పదార్థము అధికముగా నున్నదనియు, ఈస్థలమునుండి భూకంపము కలుగునూచనలేమియు లేవనియుచెప్పిరి తర్వాత గ్రామములోని బావులనీటిని పరీక్షించిరి.

సోమేశ్వరాలయమున అన్నదానము

(స్వ వి)

భువనగిరి ౨౪-౧౦-౧౩౪౫.

భువనగిరియందు కనుమలపేట సోమేశ్వరాలయమునందు వావిలాలసీరు అభిషేకాదులకు చాలనందున లోక్యాఫ్తరం రాయిలి ... య్యగారి కొమారుడు లింగయ్యగారు స్వయముగ యాసలకొచ్చి బావిలోనింకొక రెండుగజములు తొట్టించిరి చాలినంత నీరుపడినది ఈశ్రావణ మాస ౧౨ తేదిన సాధు సేవకులగు రాపోలు రామయ్యగారు సుమారు రెండువందల మందికిపైగా అన్న సమారాధనజరిపిరి. ధర్మశాల యొక్క వసారా పెంకు శిథిలదశయందున్నందున శ్రీమాన్ రాజారామాగారు దీనిని కట్టించుటకు ప్రయత్నము చేయుచున్నారు. గ్రామమందలి పెద్దలు దీనిని పూనుకొని నెరవేర్చెదరుగాక?

ఎదుర ఈసంవత్సరముదుకొ ... లేదు. దీనిచే దీపవాలికు కొ ... జరిగినటుల తెలుపవచ్చును. వర్ష ... యుటచే జన మెక్కువ వచ్చియుండ ... ఎక్కువ ప్రదర్శనములు కూడా జరుగ ...

నల్లగొండ మండలాధికారియగు నవాబు షుజాయాతుజంగు బహద్దురు, భువనగిరి రెవిన్యూ తాలూక్దారుగారు, తహశీలుదారుగారు, ప్రధానన్యాయమూర్తులు [మున్సిఫ్] గారు పురాతన నాజం అత్యాతులగు నవాబు ... జంగుబహద్దురు, పురాతన పాలశాఖాధ్యక్షులగు నవాబు సర్దారు నవాజ్ జంగు బహద్దురు. సుంకము శాఖ ఉపాధ్యక్షులు [నాయబు నాజం] లగు మౌల్వీ మీరాసుజాం ముస్తఫా గారు మరియు వరంగల్ సుంకము శాఖ మొహతెమీమ్ యగు మౌల్వీ ముస్తఫాయార్ ఖాన్ గారు దయచేసియుండిరి. ఉత్సవసమయములలో ... ఖవారు ... శ్రద్ధతో తమకర్తవ్యము నెరవేర్చిరి దీపములవెలుతురు బహుశోభాయమానముగా యుండెను. ఈ ఉత్సవములో హైద్రాబాదు వాస్తవ్యులు సుమారు నాలుగువందలమంది వచ్చియుండిరని వినికిడి. భువనగిరివాస్తవ్యులే కొన్ని దుకాణములు స్థాపించిరి. మొత్తముపై దుకాణములసంఖ్య హెచ్చుగా ఉండుటచే ఉత్సవమునకు ఒక విధమైనకళ పుట్టినది.

మహారుద్రాభిషేకము—శివలీలలు

[విలేఖరి].

సికింద్రాబాదు సమీపమున మారేడుపల్లిలో, వంబూరి నాగేంద్రరావుగారి క్రొత్తభవనములో, నిర్మలనివాసులగు అంబయ్యశాస్త్రిగారు మారేడుపల్లి భగవద్భక్తమండలివారి సహాయమున "మహారుద్రాభిషేకము"ను ప్రతిరోజు శివలీలాప్రదర్శనమును, ... గురువారము మొదలు అధికభాద్రపద శుద్ధ ... వరకు జరుపుదురు. ప్రతిదినము ... లున్నసమయములలో ఉపన్యాసములు జరుగగలవు. ఆఖరురోజు సంతర్పణ దానము జరుగగలదు. భగవద్భక్తులెల్లరు విచ్చేసి పరమేశ్వరునికృపకు పాత్రులు కాగలరు.

కుప్పలు

(జాగీరు)

కుప్పలు ... గ్రామము ... 30 ... మైళ్లదూరము ... [illegible]



నిజాంరాష్ట్రమునకు వైశ్యకుల సంస్కృత పాఠశాల

శ్రీశ్రీ కొండగిస్వాములవారికోరిక

[విలేఖరి]

ముకరంపూరు, ౨౧-౧౦-౪౫ఫ —

శ్రీ ... కొండగిస్వాములవారు మొన్నటిరోజు సాయంత్రము యీగ్రామమునకు విచ్చేసియుండిరి. గ్రామములో వైశ్యసోదరులే గాక తదితర కులసోదరులు సహితము శ్రీస్వాములవారిని పుష్పమాలాలంకృతులజేసి మృదంగవాద్యములతో నెమ్మదిగా గ్రామమంతట యూరేగించి యీగ్రామమున వైశ్యకులసోదరులైయున్న ... గారి ... గారిచే కట్టింపబడిన సత్రశాలయందు విడిదిచేయించిరి. వైశ్యసోదరులందరు యథాశక్తి పూజాభిక్షలొనర్చి శ్రీస్వామివారిని ... శిష్యసేవకులు ... ఆనందముతో సత్కరించిరి. ... వైశ్య గురుకులాశ్రమములనచూడా ... వైశ్యసోదరులేగాక యితర కులసోదరులుకూడా శ్రీస్వాములవారిని గౌరవ పురస్సరముగా పూజించిరి. శ్రీస్వాములవారు హిందూ మతమునకే ... ముఖ్యమైన ఏకముఖ్యమును, వైరాగ్య ధ్యానయోగాది ... మార్గోపన్యాసములు ... ఉద్బోధించిరి ... శ్రీవారు ... సంస్కృతపాఠశాల స్థాపించినయెడల బాగుండునని ... యున్నారు.

అతిసుందరమైన వస్త్రములు

మేము క్రొత్తగా తెప్పించిన

1 యింగ్లీషు, బెల్జియం, జపాను ... అందరికి యిష్టమైన ... ములు.

2 నాణ్యమైన ...

3 అద్దకము ...

4 ...

విద్యపై కొందుర్గు హిందువులనిరాదరణ

(స్వకీయవిలేఖరి)

మహబూబునగరు, ౨౯-౧౦-౪౫:—

కొందుర్గు మహబూబునగరు జిల్లాలోని పర్గిథాలుకాలోచేరి. షాదునగర్ స్టేషన్ నుంచి ౧౨ మైళ్లదూరము పడమట కొటసమీపమున నున్నది. ఇక్కడ హిందూపురుషులు ౭౩౩ హిందు స్త్రీలు ౯౨౩, మహమ్మదీయ పురుషులు ౪౧౨ మహమ్మదీయుల స్త్రీలు ౩౦౭ మొత్తము ౨౪౯౧ మంది జనులుగలరు.

ఈగ్రామానికి చెరువులు లేవు. రైతులు బావుల క్రింద తరిభూములు ... కట్టుచున్నారు. గ్రామములో మంచినీళ్ల బావులు లేవు. ... జొన్నలు, రాగులు ... గోధుమలు, ... పండును. కాని యిచ్చటధరలు తక్కినగ్రామాలలోకంటె అధికముగా వుండును. గ్రామములో చాలమంది బీదలు కనుపించుచున్నారు.

ఈగ్రామములో మూడు పాఠశాలలు గలవు. [౧] ప్రాథమిక బాలురపాఠశాల, [౨] ప్రాథమిక బాలికల ఆంధ్రపాఠశాల, [౩] వృద్ధ బాలికలపాఠశాలగలవు. ఇచ్చట హిందువులకు విద్యపై అభిలాషచాలతక్కువ. ఈ గ్రామములో మహమ్మదీయుల జనసంఖ్య చాలతక్కువగాని పాఠశాలలలో మహమ్మదీయుల బాలురు చాలమంది కలరు ... నాలుగేండ్లనుంచి ఇచ్చటి ఆంధ్రబాలికల పాఠశాలలో బాలికలులేకుండిరి. ఇప్పుడు శ్రీ. లక్ష్మమ్మగారు ... వచ్చినప్పటినుంచి కొద్దిగ బాలికలు పాఠశాలకు పోవుచున్నారు.

సాంఘికస్థితి

గ్రామములో కొటలు ... బ్రాహ్మణుల నివాసము యిచ్చట అధికము. గ్రామసమీపమున దక్షిణమున ... స్వామి దేవాలయమున్నది. అచ్చట ప్రతిదినము పూజ జరుగుచున్నది. సరిగ సమీపమున ... బంగళా ఉన్నది ఇచ్చటినుంచి ౧౨ మైళ్లదూరమున పర్గితాలుకా ఉన్నది. ప్రతిదినముకొత్తగా మోటరుసర్వీసు రెండుసార్లు నడుచుచున్నది గాని కిరాయి అధికముగా ... లేయుచున్నారు. ఇప్పుడుసర్కారువారు ౨౦-౧౧-౪౫ నుండి మోటారుబస్సులు నడిపించగలరని వినుచున్నాము.

...మోనియా

... చాలెంజింగు ... ఘోరమైన శ్లేష్మజ్వరము ... లో తగ్గించెదను. ఔషధము డబ్బుపుచ్చుకొని ఒడను.

దగ్గు—దమ్ము

... చికిత్స చేయబడును.

27 ... మోటరుస్టాండు దగ్గర సికింద్రాబాదు.

...తము

... లను ఆటంకపరచి ... ములకుపటుత్వము జ్ఞాపకశక్తిని వృద్ధిపరచుటకు రసాయనము

... కొరకు

పి.బి. 287 మదరాసు

కౌలుదారులవలనవ్యవసాయదారులకష్టములు

(విలేఖరి)

యాదవరం ౧౩-౧౦-౪౫ ఫ.

ఇక్కడ రోహిణికార్తె ప్రథమచరణములో వర్షములు కురిసి కొన్ని పునాసవిత్తనములు చల్లిరి కాని వ్యవసాయ, అమ్మదగినవి ... లు లేవు. పైరులు మిక్కుటముగా నున్నవి పశువుల మేతలు పరిపోవునట్లు లేదు.

ఇక్కడిభూమి పెద్ద పెద్ద ఆసాముల ఆధీనములో నున్నది. మూడువంతులు వ్యవసాయదారులందును భూములనుకౌలుకుపొంది చేసికొనుచున్నారు. పటేదారులు, పొలములవంతు గలవారలు ... చేయుటకొరకు కొత్త ... ములు రైతులను తీసుకొనుట ... చున్నది. రైతులు స్వాతంత్ర్యహీనులైపోవుచున్నారు ... న్యాయాధిమానులును, సర్కారువారును సర్కారు ... ఒకపద్ధతి ఏర్పాటుచేసిన బాగుండునని అనుకొనుచున్నారు.



మద్యపాన నిరోధ సంఘము

[illegible] సంఘము యొక్క సాధారణ సభ నా [illegible] హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల [illegible] [సోమాజిగూడ [illegible]] ఇంటిలో ప్రత్యేకముగ్గా జరిగెను. సంఘాధ్యక్షులుగ నవాబు మీర్ [illegible] యార్జంగు బహద్దూర్, ఉపాధ్యక్షులుగా రాజా బహద్దురు వెంకటరామారెడ్డి ఓ. బి. ఇ. మరియు [illegible] బహద్దురు అరవముద్దు అయ్యంగారు [illegible] [illegible] కౌన్సిలు అధ్యక్షుడు [illegible] మద్యపాన నిషేధ సంఘము [illegible] బహద్దురు [illegible] యార్జంగు గారు [illegible].

[illegible]

జిల్లాలలో శాఖీపతులకు ప్రత్యేకాధి [illegible]

[illegible]

సెంజిరుల [illegible] నుండుట

[illegible]

అయిదవ ఆంధ్ర మహాసభ

మహారాజా బహద్దరుగారి అనుమతి కోరబడుట

రాబోవు అయిదవ ఆంధ్ర మహాసభ మహారాజ సర్ కిషన్ ప్రసాదు బహద్దరుగారి ఎస్టేటులోని గ్రామమగు [illegible] జరుపుటకు అనుజ్ఞ కోరుచు మహారాజా వారికి విన్నపము [illegible] తెలియుచున్నది.

విషాదము

నిజాం ప్రభుత్వ నిర్మాణశాఖ మంత్రి జంగు శ్రీయుత సోమసుందరముగారు [illegible] చేసినట్లు [illegible] తెలియుచున్నది.

మున్సఫీ భవన నిర్మాణము

[illegible] జిల్లాలోని [illegible] మున్సఫి ప్రధాన న్యాయస్థాన [మున్సఫి] భవనము నిర్మించుటకై రు. [illegible] లు వ్యయము చేయుటకు ప్రభువు గారు అనుమతి ఇచ్చినట్లు తెలియుచున్నది.

సహకారసంఘ కార్యాలయనిర్మాణము

ఔరంగాబాదు సహకారసంఘ కార్యాలయ [illegible] ప్రభుత్వము వారు [illegible] అనుమతించినట్లు తెలియుచున్నది.

ఆంధ్ర వైశ్య సమావేశము

హైదరాబాద్ నగరములోని ఆంధ్రవైశ్యుల సమావేశము [illegible] సోమవారము [౧౧ మెహర్ [illegible]] నాడు సాయంత్రము [illegible] ఘంటలవేళ [illegible] చేయబడును.

వైశ్యకులభూషణులగు హైకోర్టు న్యాయవాదులగు శ్రీయుత [illegible] వెంకటేశ్వర్ రావు గారు [illegible] నగర వైశ్యుల విద్యా [illegible] వృద్ధినిగురించి ఉపన్యాసము చేయుదురు. వైశ్య సోదర సోదరీమణులు [illegible] దయచేయ ప్రార్థన.

స్త్రీలకు ప్రత్యేకస్థలము.

ఇట్లు
విధేయులు,

౧. [illegible] (వకీల్ హైకోర్టు)
౨. [illegible] వెంకటకృష్ణారావు (వకీలు, [illegible])
3. [illegible] ([illegible] కార్యదర్శి)
౪. [illegible] ([illegible] సహాయ కార్యదర్శి)

హైద్రాబాదు ఆయుర్వేద వైద్యసంఘము కార్యనిర్వాహక సమావేశము

[౨౮-3-3౬ వ తేదీ నాడు [illegible] తీర్మానించబడి [illegible] ఆలోచించుకొని నియమావళి [illegible] తయారుచేయుటకు సంఘోపాధ్యక్షులగు డా॥ పి. బి. ఎ. ఆచార్యగారి అధ్యక్షతను [illegible] సంఘము నియమించబడినది. [illegible]

[illegible] డా॥ "కవిరాజ" [illegible] బి. ఎ. బి. [illegible] ప్రధానాచార్యులుగా నియమించబడి [illegible] విద్యాలయమే [illegible] తో చెప్పబడెను. [illegible] శ్రీయుత డా॥ జే. నరసింహమూర్తి గారు అధ్యక్షులుగను డా॥ పి. బి. ఎ. ఆచార్యగారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి. విద్యాలయమునకు సంబంధించిన [illegible] విషయము అన్నియు [illegible] కమిటీవారికి [illegible] వారే విచారణచేయవలెనని తీర్మానించబడినది. ఆనాటితో సభముగిసెను

ఆయుర్వేదకళాశాల

[illegible]

ఇట్లు

హైద్రాబాదు [illegible] [illegible] డా॥ ఆచార్య [illegible]

బిచ్చగాండ్ర అరెస్టు

రాజబాటలపై ప్రజలపీడించుచు బిచ్చమెత్తుచున్న బిచ్చగాండ్రను కొందరిని అరెస్టు చేసిరి. [illegible] మరియు ఇంకొకడు [illegible] వాడును అని తెలియుచున్నది

బిచ్చగాండ్ర అరెస్టు

చాదర్‌ఘాటు [illegible] బాటలపై [illegible] బిచ్చగాండ్రను [illegible] అరెస్టు చేసినట్లు తెలియుచున్నది

మోటరుచే మనుష్యుని మరణం

హైద్రాబాదు వీధులలో [illegible] మోటారు [illegible] మరణించెను.

సెంట్రలుటాకీభవన పరిశీలనము

పురపాలక సంఘాధ్యక్షులగు నవాబు [illegible] యార్జంగు బహద్దరు గారు [illegible] సమీపమునందున్న సెంట్రల్ టాకీ భవనము [illegible] పరిశీలించుటకు శ్రీయుత [illegible] పరిశీలించిరి.

ఔరంగాబాదు న్యాయాధికారి అధికారవృద్ధి

ఔరంగాబాదు జిల్లాకోర్టు ప్రధాన న్యాయాధికారిగనున్న [illegible] బి. ఎ. ఎల్. ఎల్. బి. [illegible] అధికారము [illegible] తెలియుచున్నది.



గోలకొండ పత్రిక

ధాత నామ సం॥ శ్రావణ బ॥ ౧౧

గురువారము

పౌరస్వాతంత్ర్య సంరక్షణము

ఇటీవల కరాచిలో సమావేశమైన "అఖిలభారతీయ దేశీయ రాజ్యలోక పరిషత్తు" ఆమోదించిన తీర్మానములలో ఒకతీర్మానము ప్రత్యేకముగ సంస్థానములకేగాక, ప్రత్యేకముగ భారతదేశమునకేగాక, నేడు ప్రతినాగరిక దేశమునకును చాలముఖ్యమైన పౌరస్వాతంత్ర్యరక్షణ విషయమునుగురించినదైయున్నది. ఆ తీర్మానము అఖిలభారత దేశ పౌర స్వాతంత్ర్య రక్షణసంఘమొకటి ఏర్పడుట అవసరమని ఆమోదించుచు, బ్రిటిషిండియాలోకంటె సంస్థానములలో పౌరస్వాతంత్ర్యముపై అఘాతములు ఎక్కువగా తగులుచుండును కావున ప్రతిసంస్థానములోను అక్కడి పౌరులు అఖిలభారతసంఘమునకు ఒకశాఖగా పనిచేయునట్టి పౌరస్వాతంత్ర్యరక్షణ సంఘమును ఏర్పరచుకొనవలెనని సూచించుచున్నది.

ఈ అఖిలభారత స్వాతంత్ర్య రక్షణ సంఘముయొక్క స్వరూపమును విశదముచేయుటకై మేమివవరలో దానికిసంబంధించిన నియమావళిలోని ముఖ్యవిషయముల నన్నిటిని ప్రకటించియుంటిమి. భారతదేశములో ఈవిధముగ పౌరస్వాతంత్ర్యమును పరిపాలనాధికారుల అత్యధికారముచే తగులు దెబ్బలనుండి సంరక్షించుటకై ఒకసంఘమును ఏర్పరచు ఆలోచన మొదట పండితజవహర్లాలుగారి మెదడులో పుట్టినది. వారిపుడు కాంగ్రెసు మహాసభాధ్యక్షులుగ నున్నను, ఈ పౌరస్వాతంత్ర్య రక్షణసంఘమును కాంగ్రెసు రాజకీయములతో ముడిపెట్టుట ఎంతమాత్రమును తమయుద్దేశ్యముకాదనియు, ఈసంఘము ద్వారా కాంగ్రెసురాజకీయములతో ఏకీభవించని ఇతరపక్షములుకూడ పౌరస్వాతంత్ర్య రక్షణకై పాటుపడవచ్చుననియు, స్పష్టపరచియున్నారు. ఈసంఘమునకు శ్రీమతి సరోజినిదేవిగారు అధ్యక్షతవహించుటకు అంగీకరించియుండిరి. ఇపుడు ప్రపంచమంతటిచేతను గౌరవించబడుచు సామాన్యముగా కొందరిచే రాజకీయములనబడు అనుమానములకు గురికాని కవిశేఖరులగు రవీంద్రనాథ టాగూరుగారు ఈసంఘమునకు గౌరవాధ్యక్షులుగ నుండుటకు సమ్మతించుటచే సంఘముయొక్క పలుకుబడియు, గౌరవమును కొంతవరకు ఈదేశ పరిపాలనాధికారుల దృష్టిలోను, అంతికంటె విదేశములలోను హెచ్చుగలదని ఆశించవచ్చును.

ఎట్లైనను, ఒక్కవిషయముమాత్రము నమ్మవచ్చును ఈసంఘము కొందరి సామాన్యవ్యవహారముచే రాజకీయములని చెప్పబడుచుండు ఆందోళనలలో పాల్గొనవలసిన అవసర మెంతమాత్రముగాని ఉండదు. ఇది ముఖ్యముగ చేయవలసినపని, న్యాయస్థానములలో చర్యగైకొనుటకు తగిన ఆధారమేదియు లేకపోయినను ప్రజలను బెదరించుటకో లేక తమకుగల ఏదో కోరికను సాధించుకొనుటకో పరిపాలనాధికారులచే అన్యాయముగ వ్యక్తులస్వాతంత్ర్యమునకు ఇబ్బంది కలిగించబడునపుడు, అట్టి అన్యాయములు జరుగకుండ తగుప్రయత్నముచేయుటయే. ఇట్టిఅన్యాయములుజరుగునా యను విషయమున సంశయమక్కరలేదని, శ్రీపరిశోళ(భారత శాసనసభ్యులు)గారు తమ అనుభవమునుండి ఎన్నియో నిదర్శనములతో బొంబాయి క్రానికల్ పత్రికలో కొన్ని వ్యాసములలో నిరూపించియున్నారు. కొన్ని సంస్థానములలో జరుగుచున్న కఠినవిధాన చర్యలును ఇందులకు నిదర్శనములు. అధికారులు మాత్రము మానవులే కదా! మానవునికి పొరపడుట ప్రకృతికదా? కాబట్టి పొరపాటుచేతనైనను ఇట్టిదోషములు జరుగుచుండును.

ఇట్టిదోషములు, స్వల్పములైనను కొన్నిశాసనములకు లోబడి పరిపాలనజరుగు బ్రిటిషిండియాలోకంటె, ప్రభువుయొక్కమాటయే శాసనముగాచెల్లు దేశీయసంస్థానములలో ఇంకను ఎక్కువగాను ప్రజలకింకను విశేషహానికరములుగను నుండుట ఆశ్చర్యకరముకాదు. ఈ దోషతీక్షతను కొంత తగ్గించుటకై బ్రిటిషు ప్రభుత్వమువారు అనేకసంస్థానములలో ప్రభువుల నిరంకుశత్వమునకు ఒకఅడ్డుకట్టగా సలహాసంఘాధికారుల అధికారమును పోషించుచున్నారు. కాని వివేకముగల ప్రజాప్రతినిధులతో కూడిన శాసనసభ చేయు శాసనములకును, దానిపరీక్షలకును లొంగియుండు పరిపాలనకు సమానమైనదేదియులేదు. అట్టి ప్రజాపాలనము ఉండు బ్రిటను, అమెరికావంటి రాజ్యములలోనే పౌరస్వాతంత్ర్య రక్షణసంఘములు అవసరమైనపుడు భారత సంస్థానములలో వాటిఅవసరము ఎంతకలదో ఊహించవచ్చును

అయితే ప్రస్తుతపరిస్థితులలో కరాచిలో అఖిలభారత దేశీయ రాజ్యలోకపరిషత్తు ఆమోదించిన తీర్మానము ననుసరించి సంస్థానములలోని పౌరస్వాతంత్ర్య రక్షణసంఘములు బ్రిటిషు యిండియాలోని ఒకసంఘముతో ఎట్లుకలిసి వాటిశాఖలుగా పనిచేయ వీలగును. అనునది సంశయముగనున్నది. పలువురు, తమ సంస్థానప్రజలకు వ్యక్తులకుజరుగు అన్యాయములను జరుగకుండచేయుటకై ఆప్రజలుమాత్రమే ప్రయత్నించుటను ఆసంస్థానప్రభుత్వములు సహించుటకు కొంతమట్టుకైనను అంగీకరించవచ్చునేమోగాని, బ్రిటిషిండియానుండి ఒకరు[వారెంత నమ్మదగినవారైనను] ఇందులో జోక్యము కలిగించుకొనుచున్నారని వినుటకే సంస్థాన ప్రభుత్వములు సహించలేకపోవచ్చును, అది వారిగౌరవమునకు లోపముగా కనపడునని వారిభయము కాబట్టి ప్రస్తుతము అఖిలభారత పౌరస్వాతంత్ర్య రక్షణసంఘముతో చేరుటకంటె ప్రత్యేక ప్రత్యేకముగా సంస్థానపౌరులే తమతమ సంఘములను వేరుగానిర్వహించుట ఎక్కువహితాభికరమని తలచెదము.

ఆంధ్రోద్యమ ప్రచారము

దనవాడ

ఈగ్రామము వఖ్తల్ తాలూకలో చేరినది ఇచట గృహసంఖ్య దాదాపు ౨౦౦ యుండును. ౧ ప్రాథమికపాఠశాల, పోలీసుఠాణా, తపాలాఫీసుగలవు.

పారిశుద్ధ్యము

ఇచట గ్రామాధికారులకుగాని, ప్రజలకుగాని ఈవిషయము యెంతమాత్రము శ్రద్ధయున్నటులు కనుపించదు. ఎటుచూచినను పెంటకుప్పలచేనిండి ఈగలు దోమలబాధ మిక్కుటముగానున్నది.

పద్మశాలీలు

ఇచట పద్మశాలీలు నేతపరిశ్రమలో మంచి నిపుణులని తెలియుచున్నది. దాదాపు నూరు గృహములు వీరివిగలవు, సుమారు ౩౦ గృహములవారు ప్రస్తుతము పనులులేని కారణమున పెట్టుబడిదారుల యొద్దనుండి అప్పునకై లగ్గుచుండిరి. కాని పెట్టుబడిదారులు అప్పుయిచ్చుటకు సమ్మతించుటలేదు. మా శక్త్యానుసారము ఒకపూట అంచలికొరుంచి పోసెదము యింక దుకు సమ్మతియుండెవారండు, లేదేని ఖాండు ఆస పెట్టుబడిదారులలో నొకరు కలపిచ్చిం విధిలేక పాపము ౨౦ గృహములవారును దానికే తృప్తినొందవలసివచ్చెను.

శ్రీ ఆంజనేయపత్రికా పఠనాలయస్థాపన

౨౫-౧౦-౪౫న ఇచట యువకసోదరుల సమావేశమందు గ్రంథాలయములు, పత్రికాపఠనములవలనగలుగు లాభములను తెలుపగా పై సంవత్సరాంతమునకు పఠనాలయమును స్థాపించి నెరవేర్చుటకై ఈక్రిందివారలను సభ్యులుగా నెన్నుకొనిరి.

శ్రీయుత రాఘవేంద్రరావుగారు	[అధ్యక్షుడు]
,, వాసుదేవరావుగారు	[ఉపాధ్యక్షుడు]
,, బాలకిష్టయ్యగారు	[కార్యదర్శి]
,, కౌవలి బాలప్పగారు	[సహాయకార్యదర్శి]
,, మండి నారాయణగారు	[కోశాధ్యక్షులు]

సభ్యులు

శ్రీయుత చంద్రన్నగారు	[అగుపాల]
,, రాములుగారు	,,
,, క్రిష్టయ్యగారు	[పద్మశాలి]
,, ఝంపయ్యగారు	,,
,, గిరప్పగారు	,,
,, మానుమంకుగారు	[దర్జి]
,, వెంకట్రాముగారు	[ఒగ్గు]
,, బాలప్పగారు	[గౌడు]
,, వర్ధప్పగారు	[గడ్డం]
,, తిమ్మప్పగారు	[ఒగ్గు]

ఈగ్రామమునకు గోలకొండ, ఆంధ్రవాణి, రైయతు మొదలగుపత్రికలు వచ్చుచున్నవి. లోతాదారు, పత్రికలు వెళ్లించే బాధపడుచున్నటుల తెలిసినది

ప్రబోధము

రాజభక్తి, ఐకమత్యము, మద్యపానము, జీవకారుణ్యము, శీతజ్వరము మొదలగు విషయములనుగురించి యుక్తియుక్తీనసముదాయమునకు బోధించాయనది ౧-౧౧-౪౫న లింగిపల్లిలో మద్యపానమునుగురించి బోధించడమైనది.

ఇట్లు
ప్రచారకుడు.

శ్రీయుత విశ్వనాథ సత్యనారాయణ కవిగారికి ఆంధ్రయువకులసన్మానము

తేది ౧౪ ఆగష్టు శుక్రవారము సాయంత్రము ౬ గంటలకు రెడ్డిబోర్డింగులో మ॥ రా॥ రా॥ శ్రీ విశ్వనాథ సత్యనారాయణకవిగారికి ఆంధ్రయువకులపక్షమున సన్మానము చేయబడును. అందరు దయచేయ ప్రార్థితులు.

మున్నూరు కాపు స్థాయి సంఘ సభ

౬-౮-౧౯౩౬. గురువారమునాడు కాచీగూడెములో బొజ్జం నరసింహులుగారి భవనములో మున్నూరుకాపు మహాసభ స్థాయిసంఘ సమావేశము జరిగెను. ఈక్రింది సభ్యులు విచ్చేసిరి:—

౧, శ్రీయుత పొన్నాల రాజయ్యగారు, ౨. తుంగా సాంబయ్యగారు, ౩. బొజ్జం-నరసింహులుగారు, ౪. వారాల కుమారస్వామిగారు, ౫. మాదాసి కిష్టయ్యగారు, ౬. ఎల్లం సత్యనారాయణగారు. ౭. వ్యర వెంకన్నగారు, ౮. వ. నరసింహారావుగారు.

శ్రీయుత పొన్నాల రాజయ్యగారు అధ్యక్షత వహించిరి. ఈక్రింది తీర్మానములు చేయబడెను.

తీర్మానములు

౧. ఆహ్వానసంఘము లెక్కలు చూడబడినవి. రూ ౬-౩౫ మొత్తము వసూలు రూపాయలు ౪౪౬-౧౫-౬ వ్యయము. పద్దు. ఈసభలో బాకీలుచేసిన ఫకీరయ్య రూ ౭౧-౧౫-౬ పొన్నాల రాజయ్యగారివద్ద తీసికొనబడిన అప్పు కొరకు పెట్టించవలసియున్నది. ఈ లెక్కలు రెండువారములలో ఆడిటు చేయుటకు శ్రీయుతులు నీలకంఠం నరసింహులు, పర్వతాలగార్లను కోరవలెనని తీర్మానించబడినది.

౨. వాగ్దానములబాకీ రూ ౧౧౨-౦-౦ ఒకవంద పండ్రెండురూపాయలు వసూలు వలసియున్నవి వీనిని త్వరలో వసూలుచేయుటకు ప్రయత్నించవలెనని తీర్మా సూలు కావలసిన మొత్తముల బాకీల అయినందున రికార్డు

౩ మహాసభలో విద్యానిధి వాగ్దానముల మొత్తము రూ ౧౫౦ లో వసూలు అయినవి రూ ౧౩౦ మిగిత రూ ౨౦-౨-౦ వసూలుకావలసినవి త్వరలో వసూలు చేయుటకు ఏర్పాటు చేయవలెనని తీర్మానించబడినది వసూలయిన మొత్తము ఇంకను వసూలుకానున్న మొత్తము కోశాధ్యక్షులగు తోటఅప్పయ్యగారి పేర రఘుసాధమల్లు బ్యాంకు సెకందరాబాదులో జమ కట్టించవలెనని తీర్మానించబడినది.

౪ రిపోర్టులను అచ్చు వేయించుటకు నిల్వలో సైకము లేనందున ప్రత్యేకచందాలను వసూలుచేసి ఖర్చుపెట్టవలెనని తీర్మానించబడినది ఇందుకొరకు శ్రీయుత తుంగా సాంబయ్యగారు పదిరూపాయల విరాళము దయచేసి ఇతరులకు మార్గదర్శకులైరి పొన్నాల రాజయ్యగారు రూ ౫ వాగ్దత్తమొనర్చిరి ఎల్లం సత్యనారాయణగారు రూ ౫

౫. సికింద్రాబాదులో బాలికాపాఠశాలను అకులబజారులో సాగించుటకు పొన్నాల రాజయ్యగారు చేయుచున్నకృషిని ప్రశంసించుచు ఈసభవారు వారిని అభినందించుచున్నారు

౬ శ్రీయుత బొజ్జం నరసింహులుగారు కార్యదర్శిపదవికి రాజీనామాపెట్టుచు వ్రాసిన లేఖ చదువబడినది ఈ కార్యముయొక్క భారమంతయు అనుభవజ్ఞులగు కార్యదర్శులైన నున్నందున శ్రీయుత నరసింహులుగారిని రాజీనామాను ఉపసంహరించుకొనుటకు కోరనైనది

౭ రికార్డులన్నియు కార్యదర్శి కప్పగించుటకు కోరనైనది అధ్యక్షులకు కృతజ్ఞతానంతరము బందరు తోట శివరామయ్యగారిచే నేర్పాటుచేయబడిన ఉపాహారవిందుతో సభ ముగిసెను.

ప్రొబెషనర్లుగా క్రొత్త పదవులు

దినుల ప్రకారము ఈ క్రింది ప్రొబేషనర్ల నియామకములు జరిగినవి.

నగరపౌజ్దారి న్యాయస్థానమున

మౌల్వీ హిదాయతుల్లాఖాను బి.ఏ. ఎల్ ఎల్ బి గారు మరియు మౌల్వీ యూసుఫ్ మిర్జా బి. ఏ. ఎల్ ఎల్ బి గారు.

నగరదివాని న్యాయస్థానమున

మౌల్వీ అబ్దుల్ జబ్బార్ ఖాన్ గారు మరియు మ. చిన్ గోవిందరావు బి.ఏ. ఎల్.ఎల్.బి. గారు

ప్రభుత్వోద్యోగులకు సహకార శిక్షణము

హైద్రాబాదు సహకారసంఘ భవనమునందు పనిలో ఉన్న ఉద్యోగులకు సహకార విధాన శిక్షణకొరకు ఒక తరగతి ఏర్పరచబడినట్లును ఈ తరగతిలో చేరుటకు జిల్లాలనుండి చాలమంది ఉద్యోగులు నగరము చేరినట్లును తెలిసినది. సహకార శాఖాధికారియగు మౌల్వీ సయ్యదు సజ్జాదుల్లాగారు వ్యాసరూపకముగ అభ్యర్థులకు శిక్షణ మొసగుచున్నట్లును తెలియుచున్నది.

అసత్యము

ప్రభుత్వ ప్రకటనశాఖ వారు మాకు ఈ విధముగ తెల్పుచున్నారు:—

"సైన్య శాఖామంత్రియగు నవాబు అఖిల్ జంగు బహద్దురు గారు సెలవుపై వెళ్ళినట్లును, వీరి స్థానమున ధర్మాదాయశాఖామంత్రియగు రాజా రాయరాయాన్ బహద్దురు గారు తాత్కాలికముగ పని చేయుచున్నట్లును కొన్ని స్థానిక పత్రికలవలన తెలియుచున్నది. ఇది అసత్యము. సైన్య మంత్రిగారు తమపదవిలో నెప్పుడే తమకర్తవ్యమును నెరవేర్చుచున్నారు. వీరు మంత్రివర్గ సమావేశములలో కూడ పాల్గొనుచున్నారు."

చెట్లు, ప్రాణులు ౪౦ అడుగులపైకి ఎగరగొట్టబడుట

